


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 254, పేజీలు - 08
శనివారం, ఫిబ్రవరి 28, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## రాజ్యసభ బరిలో గులాబీ వ్యూహం

### - మైనార్టీ అస్త్రంతో చెక్, కాంగ్రెస్ సమాధానమేంటి.?

(గౌటీ బాల సాయి తిలక్ - ప్రశ్న న్యూస్)



తెలంగాణ రాజ్యసభ ఎన్నికల చదరంగంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా సరే పోటీకి దిగడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బీఆర్ఎస్ భావిస్తుండగా, క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. అసెంబ్లీలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేల లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 60 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ఉన్న బలం రీత్యా గెలుపు సాధ్యం కాకపోయినా, ఒక మైనార్టీ అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేయాలని చూస్తున్నారు. ఒకవేళ తమ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేస్తే, మైనార్టీల వ్యతిరేకిగా ముద్ర వేయవచ్చనేది ప్రతిపక్ష పార్టీ ఆలోచన. ఈ ఎత్తుగడ ద్వారా కాంగ్రెస్ తన అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేసుకునేలా ఒత్తిడి తేవడమే ప్రధాన లక్ష్యం.

#### ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అగ్నిపరీక్ష

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టడం కూడా ఈ పోటీ వెనుక ఉన్న మరో ఉద్దేశం. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పార్టీలు విప్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. అయితే, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఎవరు ఎవరికి ఓటు వేశారనేది పార్టీ ఏజెంట్లకు స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఓటు వేస్తే పదవి పోతుందనే భయం ఒకవైపు, సొంత పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని పరిస్థితి మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి . విప్ ఉల్లంఘనపై అనర్హత వేటు పడుతుందా లేదా అనే అంశంపై సుప్రీంకోర్టులో గతంలో భిన్నమైన తీర్పులు ఉన్నా, రాజకీయంగా వారిని దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ ఆశిస్తోంది.

#### రెండు సీట్లు గెలుచుకునే బలం కాంగ్రెస్‌కు

ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది సొంత ఎమ్మెల్యేలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య 73కి పెరిగింది. ముగ్గురు పోటీలో ఉంటే రెండు స్థానాలను గెలవడానికి కావాల్సిన ఓట్లు సుమారు 80 ఓట్లు. మజ్లిస్ మద్దతుతో సాధించడం

2లో..

## తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం

### - డీఎంకేలో చేరిన మాజీ సీఎం



చెన్నై (ప్రశ్న న్యూస్) తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఇప్పటికే రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార డీఎంకే కూటమి, విపక్ష అన్నాడీఎంకే కూటమి, నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకేల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. అలాగే రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా తమిళ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకోనుంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే బహిష్కృత నేత ఓ పన్నీర్ సెల్వం అధికార డీఎంకే గూటికి చేరారు.పన్నీర్‌సెల్వం శుక్రవారం ఉదయం డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను కలిశారు. ఎంకే స్టాలిన్ సమక్షంలో ఓ పన్నీర్ సెల్వం డీఎంకే కండువా కప్పుకున్నారు. పన్నీర్ సెల్వంతో పాటు ఆయన కుమారుడు పీ రవీంద్రనాథ్ కుమార్ కూడా

2లో..

## లిక్కర్ స్కామ్ కేసులో కవితకు క్లీన్ చిట్

### - సత్యమేవ జయతే స్పందించిన కవిత

- న్యాయ వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం వమ్ముకాలేదన్న కవిత
- లిక్కర్ కేసు ఒక రాజకీయ కుట్ర అని మండిపాటు
- రాజకీయ కారణాలతోనే కేసు పెట్టారని ఆరోపణ
- తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దాదాపు 4 ఏళ్లుగా సాగుతున్న ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా పలువురికి క్లీన్ చీట్ ఇస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. అదే సమయంలో సీబీఐ నమోదు చేసిన కేసును కోర్టు కొట్టివేయడంతో ఈ కేసులో ఉన్న నిందితులందరికీ భారీ ఊరట లభించింది. ఈ క్రమంలోనే కోర్టు తర్వాత

2లో..

## బీఆర్ఎస్‌పై జరిగిందంతా దుష్ప్రచారమే

### - కవితకు, కేజ్రీవాల్‌కు న్యాయం జరిగిందన్న కేటీఆర్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరిగిందని, ఇదే విధంగా తమ పార్టీ నేతలపై పెట్టిన ప్రతి ఒక్క అక్రమ కేసు వీగిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కల్పిత ఆరోపణలతో సృష్టించిన ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్

2లో..

## ఈ ఏడాది చివరికి 10 లక్షలకు పైగా గృహ ప్రవేశాలు

### - అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

- నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఉచితం
- రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయాభివృద్ధికి ఐదు సూత్రాల అమలు
- లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు
- ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీ ఏర్పాటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గృహ నిర్మాణం, వ్యవసాయ శాఖల పద్దులపై జరిగిన చర్చలో సీఎం ప్రసంగించారు. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 10 లక్షలకు పైగా ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిపిస్తామని ఆయన సభలో ప్రకటించారు. ఇప్పటికీ ఇళ్లు లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని

2లో..

## సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

### - రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది

2లో..

## ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంకతమే

### - కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరుస మరణాలని జగన్ ఆరోపణ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు, పాలు కూడా ప్రజల పాలిట ప్రాణాంతకంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న డయేరియా, కల్తీ పాల మరణాలు ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. పరిపాలనపై పట్టుకోల్పోయిన పాలకులు, ప్రతిపక్షంపై బురద చల్లడం, కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టారని, ప్రజల ప్రాణాలను గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. గత వారంలోనే శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా డయేరియా ప్రబలి

2లో..

## వాస్తవాలు ఒప్పుకో.. మీ అహంకారమే ఓటమికి కారణం

### - కేటీఆర్‌కు కవిత కౌంటర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వాస్తవాలు ఒప్పుకో అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై కేటీఆర్ స్పందించారు. మద్యం కుంభకోణం పేరుతో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చివేశారని, తెలంగాణలో ఆ కారణంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈరోజు కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం

2లో..

## మావోయిస్టు నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తా

### - చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చన్న సీఎం రేవంత్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మావోయిస్టు కీలక నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మావోయిస్టు మాజీ అగ్ర నాయకులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో సమావేశమైన విషయం తెలిసిందే. భేటీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చని తెలిపారు. చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం మాజీ మావోయిస్టు దేవ్‌జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రివార్డు పాలసీని కోటి రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. తమకు ఐదెకరాల

2లో..

## దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలు నిర్వహించండి

### - మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్లీన్‌చిట్ లభించిన అనంతరం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ని నాశనం చేసేందుకే కుట్ర పన్నారని ఆరోపించారు. దమ్ముంటే ఢిల్లీలో వెంటనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కేంద్రానికి సవాల్ విసిరారు. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి సీనియర్ నేతలతో కలిసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసులో తనను, ఆప్ నేతలను ఇరికించినందుకు

2లో..

## ఫోన్‌లో సిమ్ లేకుంటే వాట్సాప్, టెలిగ్రామ్ సేవలు బంద్

### - మార్చి నుంచి కొత్త నిబంధనలు!

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మార్చి 1వ తేదీ నుంచి వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లకు ఫోన్‌లలో యాక్టివ్ సిమ్ కార్డు తప్పనిసరి. ఈ యాప్స్‌కు సంబంధించిన సిమ్ బైండింగ్ నిబంధనలు వచ్చే నెల నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిబంధన అమల్లోకి వస్తే, సిమ్ లేకుండా మెసేంజర్ యాప్స్ ఫోన్‌లో పనిచేయవు. గత సంవత్సరం నవంబరులో

2లో..

# రాజ్యసభ బరిలో గులాబీ వ్యూహం

పెద్ద కష్టమేమీ కాదు. మజ్లిస్ పార్టీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉండే అవకాశం ఉండటంతో సంఖ్యాపరంగా అధికార పార్టీకి ఎటువంటి ఢోకా లేదు. బీఆర్ఎస్ పోటీ పెడితే మాత్రం ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చినా అది ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతుంది.

### ఆత్మప్రబోధానుసారం ఓటు వేస్తారని బీఆర్ఎస్ ఆశలు

గెలుపు అవకాశాలు లేవని తెలిసినా బీఆర్ఎస్ మైనార్టీ కార్డును ప్రయోగించడం వెనుక ఆత్మప్రబోధానుసారం ఓటు అనే అంశాన్ని తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ లోని అసమ్మతి నేతలు, మైనార్టీ అభ్యర్థి పట్ల సానుభూతి ఉన్నవారు తమకు ఓటు వేస్తారని బీఆర్ఎస్ ఆశిస్తోంది. ఇది కేవలం గెలుపు కోసం చేసే ప్రయత్నం కంటే కూడా, కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఉన్నాయని నిరూపించడానికి చేసే ఒక రాజకీయ ప్రయోగం. ఒకవేళ కాంగ్రెస్ లోని మైనార్టీ ఎమ్మెల్యేలు లేదా ఇతర నేతలు ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తే అది బీఆర్ఎస్‌కు పెద్ద విజయంగా మారుతుంది.

### ఎన్నికల ఫలితం కంటే రాజకీయ ప్రభావమే ఎక్కువ

ఈ రాజ్యసభ ఎన్నికలు కేవలం సభ్యుల ఎంపికతో ముగిసేవి కావు. వీటి ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. మైనార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి కాంగ్రెస్ పడే తపన, వారిని ఇబ్బంది పెట్టడానికి బీఆర్ఎస్ వేసే ఎత్తుగడలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తాయి. అభ్యర్థుల ఖరారు నుండి ఓటింగ్ ముగిసే వరకు ప్రతి అడుగు అత్యంత కీలకంగా మారనుంది. అంతిమంగా ఈ యుద్ధం సంఖ్యాబలానికి, సామాజిక వ్యూహాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా మిగిలిపోనుంది.

# తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం

డీఎంకేలో చేరారు. ఇక, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓ పన్నీర్ సెల్వం డీఎంకే తరఫున పోటీ చేసే అవకాశం ఉంది. 2021లో పన్నీర్ సెల్వం గెలిచిన తేనిలోని బోడినాయకనూర్ సీటును మళ్లీ డీఎంకే కూడా ఆయనకే కేటాయించనున్నట్టుగా తెలుస్తోంది.దివంగత మాజీ సీఎం జయలలితకు నమ్మకస్థుడిగా పన్నీర్ సెల్వంకు పేరుంది. 2001లో టాన్సీ కుంభకోణంలో జయలలితను కోర్టు దోషిగా నిర్ణయించగా ఆమె ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగారు. ఈ క్రమంలోనే అదే ఏడాది సెప్టెంబరు 21న తన స్థానంలో పన్నీర్ సెల్వంను ముఖ్యమంత్రిగా ఎంపికచేశారు. 2002లో మద్రాస్ హైకోర్టు ఆమెను నిర్దోషిగా ప్రకటించాక... పన్నీర్ సెల్వం రాజీనామా చేయగా జయలలిత మళ్ళీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇక, 2014లో అక్రమాస్తుల కేసులో బెంగళూరు ప్రత్యేక కోర్టు జయలలితకు నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ క్రమంలోనే 2014 సెప్టెంబర్ నుంచి 2015 మే వరకు మరోసారి పన్నీర్ సెల్వం సీఎంగా కొనసాగారు. శశికళకు కర్ణాటక హైకోర్టులో ఊరట లభించడంతో ఆమె తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇక, 2016 డిసెంబర్‌లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత అన్నా డీఎంకే పార్టీలో అనిశ్చితిని నివారించడానికి పన్నీర్ సెల్వంను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. అయితే శశికళ వర్గంతో మనస్పర్దలు కారణంగా ఆయన 2017 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇక, 2022లో ఎడప్పాడి కే పళనిస్వామితో అన్నాడీఎంకేలో నాయకత్వ పోరు తర్వాత ఓ పన్నీర్ సెల్వం పార్టీ నుండి బహిష్కరణ ఎదుర్కొన్నారు.ఇక, గతేడాది పన్నీర్ సెల్వం ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చారు. అలాగే మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఇటీవలికాలంలో పన్నీర్‌సెల్వం మద్దతుదారులు ఆర్ వైతిలింగం, పాల్ మనోజ్ పాండియన్ తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి డీఎంకేలో చేరారు. ఇక, కొద్ది రోజుల క్రితమే పన్నీర్ సెల్వం స్వయంగా స్టాలిన్‌తో భేటీ కావడంతో ఆయన డీఎంకే గూటికి చేరే అవకాశం ఉందనే వార్తలు వచ్చాయి.

# లిక్కర్ స్కామ్ కేసులో కవితకు క్లీన్ చిట్

ఎక్స్ వేదికగా స్పందించిన కల్వకుంట్ల కవిత సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. కోర్టులపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని రుజువైందని కవిత తెలిపారు. తాను కడిగిన ముత్యంలా ఈ కేసులో నుంచి బయటికి వస్తానని మొదటి నుంచి తెలంగాణ ప్రజలకు చెబుతున్నానని ఇప్పుడు అలాగే వచ్చానని వెల్లడించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానని అదే ఇప్పుడు నిజమైందని పేర్కొన్నారు. ఈ కేసులో తనను నిందితురాలిగా చేర్చడం, అరెస్ట్ చేసి జైలుకు పంపించడం వల్ల తనతోపాటు తన కుటుంబం కొన్ని నెలలపాటు తీవ్రమైన క్షోభను అనుభవించామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నారని కవిత పేర్కొన్నారు. ఈ కేసులో కోర్టు తీర్పు వెలువరించకుండానే తనపై కొందరు అనుచితంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా కేసు నుంచి ఉపశమనం లభించడంతో మరింత ఉత్సాహంతో తెలంగాణ ప్రజలకు సేవ చేస్తానని కవిత వెల్లడించారు. తనను అన్యాయంగా ఐదున్నర నెలల పాటు జైలుకు పంపించి తన కుటుంబానికి దూరం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి లోనైన కవిత ఈ మద్యం కేసు రాజకీయ కోణంలో పెట్టిందని అప్పుడే కేసీఆర్ కూడా చెప్పినట్లు గుర్తు చేశారు. ఇన్నాళ్లు తనకు రకరకాల పేర్లు పెట్టి దుష్ప్రచారం చేసిన వాళ్లంతా ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని కవిత ప్రశ్నించారు.

# బీఆర్ఎస్‌పై జరిగిందంతా దుష్ప్రచారమే

మీడియాలో స్పందించారు. కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు. ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది. ఇదే స్ఫూర్తితో మా నేతలపై బనాయించిన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే రుజువవుతుంది" అని పేర్కొన్నారు. ఆ నిజం నిలదొక్కుకునే వరకు కాంగ్రెస్, బీజేపీల నుంచి నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ప్రధాన పార్టీలు చేసే ఆరోపణలకు మీడియా ట్రయల్స్ తోడై తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. "దురదృష్టవశాత్తు ఇదే 'న్యూ ఇండియా'లో కొత్త ధోరణిగా మారింది. ఇక్కడ ఆధారాలతో పనిలేదు, ఆరోపణలు చేస్తే చాలు. న్యాయ ప్రక్రియ స్థానంలో మీడియా కథనాలు ప్రచారం పొందుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఎన్ని కుట్రలు చేసినా, ఎంత దుష్ప్రచారం చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని, తమపై మోపిన కేసులన్నీ అవాస్తవాలని తేలిపోవడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఏపీలో పాలు, నీళ్లు కూడా ప్రాణాంకతమే

ఐదుగురు మరణించగా, 200 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారని జగన్ గుర్తుచేశారు. అదే వారంలో రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది వెంటిలేటర్లపై ప్రాణాలతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ ఇవ్వాల్సిన పాలు, దాహం తీర్చాల్సిన నీళ్లు ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు.టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 14 నెలల్లో రాష్ట్రంలోని హాస్టళ్లు, విద్యాసంస్థల్లో సుమారు 25 ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని, వీటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని జగన్ వివరించారు. కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో తాజాగా 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారని, గతంలో ఇదే పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మరణించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులను జాతీయ మీడియా సైతం ఎండగడుతోందని తెలిపారు. గడచిన 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం వంటి అనేక ప్రాంతాల్లో డయేరియా ప్రబలి వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయని జగన్ ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపానికి స్పష్టమైన నిదర్శనమన్నారు. ఆహార భద్రత, సురక్షిత నీటి సరఫరా వంటి కనీస బాధ్యతలను కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి చిత్తశుద్ధితో పరిస్థితిని సమీక్షించాలని జగన్ డిమాండ్ చేశారు. లోపాలను గుర్తించి సరిదిద్దాలని, సురక్షిత నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని, ఆహార భద్రత పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు కోరుకోవడం లేదని, మరిన్ని ప్రాణాలు పోకముందే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని మాత్రమే ఆశిస్తున్నారని జగన్ పేర్కొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో

# మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

**"ప్రజాప్రశ్న" కథనంతో తనిఖీలు చేసిన మంత్రి**

**- నలుగురు ఉద్యోగులు తొలగింపు**

**- అర్చకుడికి చార్జ్ షీట్**

**- ఈవో, సూపరింటెండెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ప్రసాదంలో అవకతవకలు, కొబ్బరికాయల వ్యవహారంలో



అక్రమాలు తో పాటు ఆలయ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం దోపిడీ జరుగుతున్నాయని ప్రజాప్రశ్న దినపత్రికలో 15 ఫిబ్రవరి నాడు"బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో దోపిడి రాజ్యం" అనే శీర్షికపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొండా సురేఖ కు దేవాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించిన పలువురు అధికారులపై వేటు వేశారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం వంటి తీవ్రమైన అంశాలను మంత్రి గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నలుగురు సిబ్బందిని సేవల నుండి తొలగించాలని మంత్రి ఆదేశించారు. స్వీపర్ (ఔట్‌సోర్సింగ్) జి. రాము, అటెండర్ (రెగ్యులర్) ఎస్.



శ్రీహరి, స్వీపర్ (ఔట్‌సోర్సింగ్) పి. నరసింహ, సీనియర్ అకౌంటెంట్ (ఔట్‌సోర్సింగ్) జి. ప్రభాకర్ రావును విధుల నుండి తొలగించాలని నిర్ణయించారు. అర్చకుడు ఎ. శ్రీనివాస చార్యులపై చార్జ్ షీట్ మెమో జారీ చేయాలని ఆదేశించారు.అలాగే పరిపాలన, పర్యవేక్షణ లోపాల కారణంగా దేవాలయ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)లను సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక సమర్పించాలని, తదుపరి చర్యలు




తీసుకోవాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ



## ప్రజాప్రశ్న దినపత్రికకు భక్తుల ప్రశంసలు..

ఫిబ్రవరి 15 నాడు బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో "ప్రజాప్రశ్న" దినపత్రికలో కథనం వెలువడింది. తరువాత దేవాలయంలో కొబ్బరికాయల టెండర్ కాంట్రాక్టర్ దోపిడి, ప్రసాదంలో దోపిడి, తాగునీటి సమస్య, ఈవో, సూపరిండెంట్ బాధ్యతారహిత్యం, సిబ్బంది నిర్లక్ష్యంపై ఈవో దృష్టికి తీసుకువెళ్లడంతో ఈవో సమస్యలని చాలా చులకనగా చూడడంతో పాటు వివరాలు సేకరించడానికి వెళ్లిన విలేకరులతో నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో విషయంను జర్నలిస్టులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో మంత్రి కొండ సురేఖ స్పందించి ఆకస్మిక తనిఖీలు చేసి ఆలయ ఈవో, సూపరిండెంట్, ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. ఇప్పటికైన దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల నిర్వహణ సక్రమంగా చేయాలని ప్రతి దేవాలయంలో తాగునీరు సౌకర్యం, భక్తులకు ఆలయం తెరిచినప్పటి నుండి మూసే వరకు చిటికెడు ప్రసాదం అందించాలని ఆశిద్దాం.

# ఈ ఏడాది చివరికి 10 లక్షలకు పైగా గృహ ప్రవేశాలు

సూచించారు.

### 2029 నాటికి అందరికీ ఇళ్లు

రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ధ్యేయమని సీఎం తెలిపారు. రాయచోటి నుంచి ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించామని, ఈ ఏడాది ఉగాది నాటికి దాదాపు 3 లక్షల ఇళ్లలో లబ్ధిదారులు చేరేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జూన్ నాటికి మరో 2.26 లక్షలు, సెప్టెంబర్ నాటికి ఇంకో 2.10 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు పూర్తి చేస్తామని స్పష్టమైన ప్రణాళికను వివరించారు. 2029 నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టించడంతో పాటు, అర్హులైన వారికి ఉచితంగా ఇంటి స్థలాలు కూడా పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున స్థలాన్ని కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.20 లక్షల కుటుంబాలకు సొంత జాగా లేదని గుర్తించామన్నారు.

### అక్రమార్కులపై ఉక్కుపాదం

గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణ రంగం, ఇసుక విధానాల్లో జరిగిన అవినీతిపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్ల పేరుతో గత పాలకులు భారీగా అక్రమాలకు పాల్పడ్డారని, ఇసుక విధానాన్ని అస్తవ్యస్తం చేసి దోచుకున్నారనిఆరోపించారు. ఈ కుంభకోణాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తాయని తెలిపారు.

### వ్యవసాయానికి 'పంచ సూత్రాల' ఊతం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం 'పంచ సూత్రాల' విధానాన్ని అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. అగ్రిటెక్, నీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల సాగు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా రైతులను ఆదుకుంటామని చెప్పారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామని సీఎం గుర్తుచేశారు. ఇందులో రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం వాటాగా రూ.6,000 కలుపుకుని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 47 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రూ.6,309 కోట్లు జమ చేశామని, గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,670 కోట్లు కూడా తామే చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ.10,816 కోట్లు చెల్లించామని వివరించారు. ఉచిత విద్యుత్ కోసం 2025-26 బడ్జెట్‌లో రూ.13,722 కోట్లు కేటాయించామని, ఈ ఏడాది కొత్తగా 69 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని చెప్పారు.

### రాయలసీమ ఇక ఉద్యాన హబ్

రాష్ట్రంలో ఉద్యానవన, ఆక్వా రంగాల అభివృద్ధికి భారీ ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. రాయలసీమను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రైవేటు పెట్టుబడులతో కలిపి మొత్తం రూ.1 లక్ష కోట్లతో సీమ రూపురేఖలు మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తులను 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచడమే లక్ష్యమన్నారు. అలాగే, ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద 'కోకో సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం సంచలన ప్రకటన చేశారు. నీటి భద్రతపై తీసుకున్న చర్యల వల్ల అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్ల మేర పెరిగాయని, రాష్ట్ర సగటున 7.31 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. దీనివల్ల రూ.95 కోట్ల విలువైన విద్యుత్ ఆదా అయ్యిందని చెప్పారు. కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని, సాగునీటి సంఘాలను బలోపేతం చేసి రైతన్నకు భరోసా కల్పిస్తామని సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

# వాస్తవాలు ఒప్పుకో..

## మీ అహంకారమే ఓటమికి కారణం

జరిగిందని అన్నారు. మద్యం కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయంపాలైందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సోదరుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టును చూశానని, తనపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నేనే కారణమా సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజలకు ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే తిరిగి టిక్కెట్లు ఇవ్వడం, అన్నింటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణి ఓటమికి కారణమని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈరోజు కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూస్తున్నారని, ఇది సరైనపద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని కేటీఆర్‌కు సూచించారు.

## మావోయిస్టు నేతల లొంగుబాటుపై

# అసెంబ్లీలో ప్రకటన చేస్తా

భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. భూమి సాధ్యం కాదని ముఖ్యమంత్రి చెప్పారని, కానీ ఇల్లు, ఉద్యోగం, జీవనభృతిపై హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం అనుమతిస్తే జైళ్లలో ఉన్న మావోయిస్టులను కలిసి, ఆ తర్వాత లొంగుబాట్లపై అందరం కలిసి ప్రజలకు బహిరంగ లేఖ రాస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ సిద్ధాంతం నడవదని ప్రజలకు వివరిస్తామని అన్నారు.



# దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలు నిర్వహించండి

మోదీ, షా ద్వయం ఢిల్లీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదొక తప్పుడు, కల్పిత, పూర్తిగా నిరాధారమైన కేసని, అందుకే న్యాయవిచారణలో నిలవలేకపోయిందని అన్నారు. ఈ కేసులో విచారణ ప్రారంభించడానికి తగిన ఆధారాలు లేవని రౌస్ అవెన్యూ కోర్టు 600 పేజీల తీర్పులో స్పష్టం చేసిందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. సీబీఐ కేసును కోర్టు కొట్టేసిన నేపథ్యంలో, ఈడీ కేసు కూడా నిలబడదని, త్వరలోనే దానిని ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని తెలిపారు. ఈ తీర్పుతో తాను, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి ఆప్ నేతలు 'కట్టర్ ఇమాన్‌దార్' (అత్యంత నిజాయతీపరులు) అని మరోసారి రుజువైందని అన్నారు. "ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలే ఈ కుట్రకు సూత్రధారులు. మమ్మల్ని అధికారం నుంచి దించేందుకే నాలుగేళ్లుగా సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలను వాడుకుని వేధించారు" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే, బీజేపీకి 10 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు ఉన్నా ఎందుకు జైలుకు వెళ్లడం లేదని, కాంగ్రెస్ ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

# ఫోన్‌లో సిమ్ లేకుంటే వాట్సాప్, టెలిగ్రామ్ సేవలు బంద్

ఈ నిబంధనలు ప్రకటించినప్పటికీ, వీటిని అమలు చేయడానికి ఆయా సంస్థలకు ప్రభుత్వం ఫిబ్రవరి 28 వరకు గడువు ఇచ్చింది. గడువు రేపటితో ముగియనున్నందున, ఎల్లుండి నుంచి సిమ్ లేకుంటే ఆయా యాప్స్ ఫోన్‌లో పనిచేయకపోవచ్చు.

ఎవరైనా సిమ్ లేకుంటే యాప్స్ ఉపయోగిస్తుంటే కనుక ఆ ఫోన్‌లలో ఈ యాప్ నిలిచిపోతుంది. వాట్సాప్ వెబ్ కూడా ప్రతి ఆరు గంటలకు ఒకసారి లాగౌట్ అవుతుంది. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనను తీసుకువచ్చింది. దీంతో ఈ యాప్స్‌కు సిమ్ కార్డు బైండింగ్‌ను తప్పనిసరి చేస్తూ టెలికాం విభాగం (డాట్) ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిబంధన అమల్లోకి వస్తే ఫోన్‌లో సిమ్ కార్డు లేకపోయినా లేదా సిమ్ తొలగించినా యాప్ సేవలు నిలిచిపోతాయి. వాట్సాప్ వెబ్‌ను ఉపయోగిస్తే ప్రతి 6 గంటలకు ఒకసారి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి.

## డాక్టర్ మోతిలాల్ ఆధ్వర్యంలో
# హోలి,లెంగా సంబరాలు




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోహోలి, లెంగా సంబరాలు డాక్టర్ మోతిలాల్ ఆధ్వర్యంలోజరుగును ప్రతి ఒక్క బంజారా లు హాజరుకావాలని అన్నారు. ధర్పల్లి మండల బంజారా భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం చేయడం జరిగింది.హోలీ ,లెంగి సందర్భంగా శశాంక్ హాస్పిటల్ ,శశాంక్ ఫౌండేషన్ డాక్టర్.కేతవత్ మోతిలాల్ ఆధ్వర్యం లో బంజార భవనంలో హోలీ,లేంగి మహోత్సవం జరుగుతున్నది. మార్చి ఒకటో తారీకు ఆదివారం రోజున ప్రతి తాండ నుంచి కార్బరీ నాయక్ బంజార సర్పంచులు అక్కా చెల్లెలు అన్నదమ్ములు, అందరూ పెద్ద ఎత్తున వచ్చి బంజారా సాంప్రదాయాన్ని కాపాడుకుందాం హోలీ, లేంగి ఆటలు ఆడి పాటలు పాడి హోలీ పండుగని విజయవంతం చేయాలని. భోజన సౌకర్యం కలదు అలాగే లేంగి దెండి ఆడడానికి బాన్స్వాడ,గాంధారి, కామారెడ్డి,నుంచి తరలిరావాలని ధర్పల్లి మండల కేంద్రంలో ఆల్ ఇండియా బంజారా సంఘం కమిటీ తెలియజేశారు.

## ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం

**ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అనిత**

**ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు**



ఉపమాక (ప్రశ్న న్యూస్)ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహుకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత గారి ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తులకు స్వయంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రఘురామకృష్ణంరాజు అబద్దాలు
# బయటపడుతున్నాయి

**విజయవాడ** సస్పెన్షన్ లో వున్న ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ రఘు కృష్ణంరాజుపై మరో సంచలన ట్వీట్ చేసారు. క్రికెట్ ఆడుతుండగా రఘురామకు కాలు, చెయ్యి విరగటంపై ట్వీట్ చేసారు. జస్ట్ అలా పడిపోతేనే రెండు చోట్ల ఎముకలు విరిగాయి. నిజంగా కస్టడిలో ఎవరైనా కొట్టి ఉంటే ఎన్ని ఫ్రాక్చర్లు ఉండాలి. అది కూడా ఆయన వర్ణించిన అంత దారుణంగా కొడితే. అబద్ధాలు బయట పడుతున్నాయి. నిజం దాగదని అన్నారు.

# అర్ధరాత్రి బైకు దహనం

**కంచికచర్ల** కంచికచర్ల పట్టణం భావన థియేటర్ సమీపంలో రహదారిపై ఏపీ 16 టి ఎన్ 16 91 బైకును గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేసారు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఘటన జరిగింది. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసారు. బైకు అప్పటికే మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. కంచికచర్ల పోలీస్ స్టేషన్లో బైక్ మెకానిక్ భాష తన బైక్ ను తగలబెట్టాడంటూ నందా రాజేష్ అనే వ్యక్తి ఫిర్యాదు చేసాడు. ...

## బెంజ్ సర్కిల్ ఏరియాలో
# ఎంపి నాని, ఎమ్మెల్యే గద్దె పర్యటన

**విజయవాడ** బెంజ్ సర్కిల్ లారీ ఓనర్స్ కళ్యాణ మండపం ఏరియాలో ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పర్యటించారు. నేషనల్ హైవే అధికారులు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, వి.ఎం.సి అధికారులతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఎంపి మాట్లాడుతూ అతి త్వరలో కృష్ణలంక వాసులకు ఉపయోగపడే విధంగా కొత్త బస్టాండ్ నుంచి స్క్రూ బ్రిడ్జ్ వరకు ఫ్లై ఓవర్ రాబోతుంది. రాణిగారి తోట దగ్గర నేషనల్ హైవే అధికారులు శాంక్షన్ చేసిన సబ్ వే కి ఈ రోజు టెండర్లు ఓపెన్ చేయటం జరుగుతుందని అన్నారు.గత ఐదు సంవత్సరాలు సిపిఐ, సీపీఎం మొద్దు నిద్రపోయారు. గత ఏడాది కాలంగా రాణిగారి తోట అండర్ పాస్ కోసం గద్దె రామ్మోహన్ తో కలిసి కష్టపడి శాంక్షన్ చేయించాం. సిపిఐ, సీపీఎం నాయకులు మేము నాలుగు సార్లు పరిశీలనకు వెళ్లిన తర్వాత మొద్దు నిద్ర లేచారు.

గత ఐదేళ్లలో మేము గౌరవించే సిపిఐ, సీపీఎం నాయకులు ఎక్కడ వున్నారో మాకు తెలియలేదు. తెచ్చేవాళ్ళం,.ఇచ్చేవాళ్ళం మేము వుండగా ఉద్యమాల బాట ఎందుకు అంటూ ప్రశ్నించారు. తిరువూరు నియోజకవర్గం జి.కొండూరు లో మార్చి 15 వ తేదీ 18 గ్రామాలకు మంచినీరు అందించే వాటర్ ట్యాంకులు ప్రారంభించబోతున్నాము. పనులు పూర్తి చేస్తుంటే ...సీపీఐ సిపీఎం నాయకులు ఎందుకు ధర్నాలు చేస్తున్నారో అర్ధం కావటం లేదు. విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ నగరాభివృద్ధికి ఒక తట్టేటు మట్టి కూడా వేయలేకపోయింది. మరో పది రోజుల్లో విజయవాడ నగరానికి పట్టిన చీడ పోతుంది. గ్రేటర్ విజయవాడ అయ్యేలోపు నగరానికి ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి చేసి చూపిస్తాం. కమ్యూనిస్టులు సంస్థాగత విమర్శలు చేయాలని సూచించారు.

# వ్యవసాయ శాఖలో వాలంటీర్లు

**ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరి నియామకం**

**స్థానికులకు దక్కనున్న అవకాశాలు**

**కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే బాధ్యతల అప్పగింత**

**త్వరలో అందుబాటులోకి రానున్న యాప్**

**45 రోజుల పాటు కొనసాగనున్న సర్వే**

**పంటల సాగు వివరాల లెక్క తీయడానికి కేంద్ర ప్రభుత్వండిజిటల్ క్రాప్ సర్వేకు సిద్ధమవుతోంది. ఇందు కోసం ప్రత్యేకంగా యాప నుడెవలప్ చేస్తోంది. అయితే ఈ సర్వే చేయడానికి వలంటీర్లను నియమించు కోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలిచ్చింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో వీరిని నియమించుకోగా, తెలంగాణలో ఏఈవోల ద్వారా ఈ సర్వే చేయించాలని నిర్ణయించారు.**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )పంటల సాగు వివరాల లెక్క తీయడానికి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వేకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యాప్ ను డెవలప్ చేస్తోంది. అయితే ఈ సర్వే చేయడానికి వలంటీర్లను నియమించుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో తెలంగాణలో వాలంటీర్లను నియమిస్తున్నారు.

### స్థానికులకే అవకాశం... :

తెలంగాణలోని ఒక వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న ఏఈవోకు సర్వే నంబర్లు, బై సర్వే నంబర్లతో కలుపుకొని 15 వేల ఎకరాల నుంచి 20 వేల ఎకరాల పరిధి ఉంది. దీంతో వారికి డిజిటల్ క్రాప్ సర్వే చేయడం కష్టతరం కావడంతో ప్రతీ రెవెన్యూ విలేజ్ కు ఒక వాలంటీర్ ను వ్యవసాయ శాఖ నియమిస్తోంది. ఆ ప్రాంతంలో ఉన్న సర్వే నంబర్లు, ఏ రైతు భూమి ఎక్కడ ఉంది అనే వివరాలు తెలిసి ఉండాలి. వాలంటీర్లుగా చేయాలనుకునే వారు బీఎస్సీ, బైపీసీ చదివి ఉండాలనే రూల్ ఉండగా, ఈ అర్హత ఉన్నవారు రెవెన్యూ విలేజ్ పరిధిలో ఎవరూ లేకుంటే ఆ గ్రామంలో టెన్త్ పాసైయిన వారిని నియమించుకోవాల్సి ఉంటుంది. వారికి ఆండ్రాయిడ్ ఫోన్ ఎలా వాడాలో కూడా తెలిసి ఉండాలి.

### ఫొటో తీసి అప్లోడ్ చేస్తే రూ.7చొప్పున చెల్లింపు :

నియామకం అయిన వాలంటీర్లు ఆయా రెవెన్యూ విలేజ్ పరిధిలో క్షేత్ర స్థాయికి వెళ్లి భూముల వివరాలను సేకరించవలసి ఉంటుంది. శాటిలైట్ ఆధారంగా ఈ సర్వే చేయాల్సి ఉండడంతో భూమికి 20 మీటర్ల దూరం నుంచి ఫొటో తీయాలి. దానినే యాప్ లో అప్లోడ్ చేయాలి. ఇలా యాప్ లో అప్లోడ్ చేసిన ప్రతి ఫొటోకు రూ. 7ల చొప్పున కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందుకు గాను ఆధార్ అనుసంధానం ఉన్న వాలంటీర్ బ్యాంక్ అకౌంట్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆన్లైన్ విధానం ద్వారా పేమెంట్ జరుగుతుంది. 45 రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుండగా, ఇప్పటికే తెలంగాణలో నియామకమైన అందరు వాలంటీర్లకు ఆన్లైన్లో ట్రైనింగ్ ఇచ్చారు. యాప్ ఎలా పని చేస్తుందనే దానిపై అవగాహన కల్పించారు. త్వరలో యాప్ అందుబాటులోకి రానుండడంతో దాన్ని ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు సూచనలు చేశారు.

### ఏఈవోలకు తగ్గనున్న పనిభారం :

ఆయా క్లస్టర్ల పరిధిలో ఏఈవోలు తీవ్ర పని భారంతో ఇప్పటికే సతమతమవుతున్నారు. వారంలో రెండు, మూడు సార్లు రైతు వేదికల వద్ద ఆయా పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలు చేయడం, టీవీల ద్వారా పంటల గురించి అవగాహన కల్పిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సంబంధించి రైతుల వివరాలను ఆన్లైన్ ఎంట్రీ చేయడం, పంటల కోతల సమయంలో ఫీల్డ్ విజిట్లతో బిజీగా ఉంటున్నారు. ఈ క్రమంలో సర్వే చేయడానికి వాలంటీర్లను నియమించాలని కోరడంతో వ్యవసాయ శాఖ అంగీకరించింది. అయితే వాలంటీర్లను సర్వే కోసం నిర్వహించినా, ప్రతీ రెండు రోజులకోసారి ఏఈవోలను వారి పని తీరును పరిశీలించాల్సి ఉంటుంది. వారికి సహాయ సహకారాలూ అందించాలి. యాక్చువల్ ఏరియాను గుర్తించేందుకు సర్వే ఆయా రాష్ట్రాల్లో పంటల సాగు విస్తీర్ణం ఎంత ఉందేనే విషయాన్ని తెలుసుకునేందుకు కేంద్రం ఈ సర్వేను నిర్వహిస్తోంది. దాని ఆధారంగా దేశంలో ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతాయనే అంచనాకు రానుంది. ఆయా రాష్ట్రాల్లో ఎక్కువగా ఏ పంట పండుతోంది. అక్కడ మార్కెట్ పరిస్థితి ఏంటి ? మినిమం సపోర్ట్ ప్రైస్ ఎంత విక్రయించాలి ? పంటల సాగు సమయంలో ఎంత యూరియా అవసరం పడుతుంది ? ఎంత క్వాంటిటిలో విత్తనాలు సరఫరా చేయాలి ? మార్కెటింగ్ సౌకర్యం ఎలా కల్పించాలి? తదితర అంశాలపై అవగాహనకు రానుంది.

### రెండు రోజుల్లో యాప్ ద్వారా ప్రారంభం :

మండలంలో 26 మందికి వాలంటీర్లను నియమించారు. వారికి ఇప్పటికే ఒకసారి ఆన్లైన్ ట్రైనింగ్ పూర్తి అయ్యింది. ఈ రెండు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి యాప్ వస్తుంది. రాగానే వలంటీర్లకు యాప్ డౌన్లోడ్ చేసుకొని సర్వే ప్రారంభిస్తారు.

# ముందుగా మనం భారతీయులం
## గీతం ఫెస్ట్ లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను

పటాన్చెరు(ప్రశ్న న్యూస్) మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా-నిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మన విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు. ఆధునిక పోకడలు ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువకూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు.

అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం, ఒత్తిడి, లేదా మాదక ద్రవ్యాల వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. 'కల్తీకి ఏదీ అనర్హం కానట్టు' వ్యవస్థ తయారైందని, చివరకు మనం తినే పళ్ళు కూడా కల్తీ కావడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. యువత సంఘటితమై, నడుం బిగించి కల్తీ నిరోధానికి ఉద్యుక్తులు కావాలని బోయపాటి సూచించారు. సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు.






గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ-1 చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు. ఇదే సమయానికి మరో కార్యక్రమం ఉన్నా, కేవలం గీతంతో ఉన్న అనుబంధమే ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిందన్నారు. మున్ముందు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, వీలునుబట్టి తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఆయనను వేదికపైకి ఆహ్వానిస్తూ, విద్యార్థి సంధానకర్తలు చేసిన సంభాషణపై వివరణ ఇస్తూ, గాలిలో సుమోలు లేచినా, నిజమైన యుద్ధ ట్యాంకు పైనుంచి హీరో దిగినా, ఆయా పాత్రలు, సన్నివేశాలు, సందర్భం, నేపథ్యానికి తగ్గ భావోద్రేకాలను చూపడానికేనని బోయపాటి స్పష్టీకరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, హై-

# గ్రీన్ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో మొక్కనాటి
# పెళ్లిరోజు జరుపుకున్న భాస్కర్ - దివ్య దంపతులు

**- ప్రజా సేవే లక్ష్యం దిశగా**

**- గ్రామాభివృద్ధికి అంకితం**

**-అనుముల భాస్కర్**

**- దివ్య దంపతుల సందేశం**

**- గజమాలతో ఘన సన్మానం - భాస్కర్**

**- దివ్య దంపతులకు శుభాకాంక్షల వెల్లువ**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ -- దివ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.అభిమానులు,పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా భాస్కర్ -- దివ్య దంపతులు హాజరై కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు.అంతకుముందు శుక్రవారం ఉదయం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త,మాజీ రాజ్యసభ సభ్యులు,జోగినిపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటుకున్నారు.

### అనుముల భాస్కర్ - దివ్య దంపతుల వ్యాఖ్యలు

"నీలోజిపల్లి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము. ప్రజల విశ్వాసమే మాకు బలంగా ఉంది. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే నా లక్ష్యం. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తాను" అని"మా పెళ్లిరోజును ఈ స్థాయిలో జరిపి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజల ఆశీర్వాదాలతో మా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.అనంతరం అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న భాస్కర్ దంపతులకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.





ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు కొనుకటి కమలాకర్, గూడ బాల కిషన్, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, అనుముల శ్రీకాంత్, ఆవుల మల్లయ్య, పెంతల బాల్ రెడ్డి, కొనుకటి తిరుపతి, తిమ్మపురం సతీష్, ఎర్ర మల్లయ్య (పాపారావు), ఎర్ర ప్రతాప్ రెడ్డి, అనుముల దేవయ్య, ఎర్ర కిషన్, చెంచు సంపత్, ముసుజు నాగరాజు, ఎర్ర శ్రీనివాస్, ఆవుల లక్ష్మణ్, గూడ మధుకర్, పెంతల రాజు, అనుముల బాల కిషన్ తదితర పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు




వీరారెడ్డిపల్లిలో 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

గుమ్మడిదల(ప్రశ్న న్యూస్)గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని మొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాల లో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, వీరారెడ్డి పల్లి నుండి ముళ్ళగూడెం వరకు 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శుక్రవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు.. సంక్షేమ పథకాల అమలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గా నర్సింగరావు, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ.ఐ.ఎస్.బి. అల్టిమేటం

- విద్యా రంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర నాయకులు : అతికం రాజశేఖర్ గౌడ్



పెద్దపల్లి.(ప్రశ్న న్యూస్) విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటం తీవ్ర ఆందోళనకరమని ఏ.ఐ.ఎస్.బి.రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు ఆలస్యమవడంతో చదువులు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని అతికం రాజశేఖర్ గౌడ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈర్ల రామచందర్, నాయకులు ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 13న భారీ ఇఫ్తార్ విందు

## ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేటలో కత్తిపోట్ల కలకలం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ జిల్లా ఎల్లంపేట లో కత్తిపోట్ల కలకలం సృష్టించాయి . ఈ ఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఇమ్రాన్ అనే (27) యువకుడు అర్ధరాత్రి మల్ల విసర్జన కోసం బయటకు రాగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బైకు పై వచ్చి కత్తితో కడుపులో పొడిచి పరారయ్యారు . దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే ఇమ్రాన్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మ తల్లి పెద్ద పండుగకు రూ. 2 లక్షల116 విరాళం



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ జిల్లా గిర్మాపూర్ గ్రామ దేవత అయిన దుర్గమ్మ తల్లి పెద్ద పండుగ సందర్భంగా పూజ ఖర్చుల నిమిత్తం రూ. 2 లక్షల 116 విరాళాన్ని మాజీ ఎంపీటీసీ, మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ అందజేశారు. గ్రామ ప్రజలందరి సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ వేణుగోపాల్ గౌడ్

స్వంత నిధులతో బోరు వేయించిన కౌన్సిలర్

సంతోషం వ్యక్తం చేసిన బర్మాజీగూడ వార్డు ప్రజలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే త్రాగునీరు కోసం బోరు వేయిస్తానని ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు 15వ వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్ గౌడ్. ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని బర్మాజిగూడ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని గత ఎన్నికల సమయంలో నూతన త్రాగునీటి బోర్ వేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత డబ్బులతో శుక్రవారం బోరు వేయించాడు. అనంతరం కౌన్సిలర్ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా బర్మాజిగూడ గ్రామంలో బోరు చెడిపోయి తాగడానికి సరిపడ నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. రానున్నది వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు స్వంత నిధులతో బోరు వేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుడ్డు సంజీవ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాది రెడ్డి , అంజి రెడ్డి , శ్రీధర్, బట్టు మధు, సత్యనారాయణ, బిక్షపతి, మహేష్, శంకర్, దేవేందర్, వీరేష్, వెంకటేష్, సహదేవ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్ దాది నర్సింహా

ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం సేవ చేయాలని

సూచించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ దాది నర్సింహా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నాడు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి 17వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన దాది నర్సింహాకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నమ్మకంతో ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పసుపు సాగులో ప్రత్యేకత

నిజామాబాద్ జిల్లా పసుపు పంట క్షేత్రాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉన్న నేపథ్యంలో, కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం మునిపల్లి శివారులోని పసుపు పంట క్షేత్రాలను సందర్శించారు. ఆలూరి పెద్ద మల్లయ్యకు చెందిన పసుపు సాగు క్షేత్రాన్ని ఆసక్తితో పరిశీలించారు. పసుపు సాగు విధానం, నేల స్వభావం, అనుకూలమైన రకాల గురించి రైతును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పసుపు తవ్వే విధానం, ఉడకబెట్టే విధానం, ప్రాసెసింగ్ చేసే పద్ధతి, పసుపు పంటను కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేయు విధానం ఇలా విడతల వారీగా ప్రాసెసింగ్ ప్రక్రియ గురించి రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పసుపులో నాణ్యత ప్రమాణాలు పాటించడం వల్ల మార్కెట్లో పసుపు కు మంచి ధర వస్తుందని, ఎక్కువ తేమ శాతం ఉన్న పసుపునకు తక్కువ రేటు రావడం జరుగుతుందని తెలిపారు. తేమ శాతం 12-15 మోతాదులో ఉన్న పంటకు మార్కెట్లో ప్రస్తుతం మంచి రేటు పలుకుతోందని రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు.

**నిజామాబాద్ మార్కెట్ యార్డు సందర్శన..**

కలెక్టర్ నిజామాబాద్ మార్కెట్ యార్డును సందర్శించారు. రైతులు అమ్మకానికి తెచ్చిన పసుపు నిల్వలను పరిశీలించారు. పసుపు పంటకు లభిస్తున్న గిట్టుబాటు ధర, క్రయ విక్రయాల గురించి మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని, కార్యదర్శి అపర్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ.నామ్ విధానం ద్వారా పంట కొనుగోలు ప్రక్రియ గురించి ఆరా తీశారు. రైతులు నష్టపోకుండా, వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి అందరం కలిసి నడుద్దాం

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

- రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం రహత్ నగర్ గ్రామం లొ బంజారా ఆరాధ్య ధైర్యం సంత్ సేవాలాలు మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమంలొ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఆ జన్మ బ్రహ్మచారిగా ఉండి లంబాడీల అభివృద్ధి కొరకు సుమారు 500 తండాలను తిరుగుతూ తండాలోని గిరిజన సోదరులను అభివృద్ధికి కృషి చేశారు అన్నారు. సేవాలాల్ చేసిన కృషికి ఒక్కరోజు కాదు వారం రోజులపాటు పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని అన్నారు. కాన్స్టెన్సీ కమిటీ ఏర్పాటు చేయాలని తన వంతుగా 50వేల రూపాయలు ఇస్తామని తెలిపారు మన ప్రాంత నాయకులు పిసిసి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గిరిజన నాయకులు అందరూ కలిసి ప్రణాళికతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు వచ్చే సంవత్సరం 5000 మందితో వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని జరపాలని అన్నారు. సికింద్రాబాద్ తాళ్లపల్లి సర్పంచులు బంజారా నాయకులు తుకాజి,శర్మ,లక్ష్మణ్ నాయక్,సంగ్య, లింగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఏయూని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు

విజిలెన్స్ నివేదిక వచ్చాక మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై కఠినచర్యలు

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం: శాసనసభలో మంత్రి లోకేష్



అమరావతి(ప్రశ్న న్యూస్) గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ సిటీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని, వర్సిటీలోని వివిధ వసతి గృహాలు, విభాగాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన సిబ్బంది, ఎన్ఎంఆర్, 28రోజుల వేతన ఉద్యోగులను కనీస వేతన శ్రేణి ఉద్యోగులుగా (ఎంటిఎస్) పరిగణించడం, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ ఏపీలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా వివిధ పోస్టుల్లో నియమించుకున్నారు. దానిపై ఇప్పుడు ప్రత్యేకంగా మ్యాన్ పవర్ ఆడిట్ నిర్వహిస్తున్నాం. రాబోయే 30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అనర్హులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాంట్రాక్ట్, ఎంటిఎస్ సిబ్బంది రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మ్యాన్ పవర్ ఆడిట్ తర్వాత ఫైనాన్స్ తో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటాం. మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఆ నివేదిక రాబోయే 45రోజుల్లో వస్తుంది, ఆ రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రావర్సిటీ 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 29వ ర్యాంక్ లో ఉండగా, 2023నాటికి 76వ ర్యాంక్ కు పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 41వ ర్యాంకుకు తెచ్చాం. ఇప్పుడు టాప్ -10లోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యూనివర్సిటీ కేటగిరిలో 2019లో 16వ ర్యాంకులో ఉండగా, 2023నాటికి 43వ ర్యాంకుకు పడిపోయింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2025లో 23వ ర్యాంకుకు తెచ్చాం. వందేళ్ల ఉత్సవాలను ఘనంగా జరపాలని గౌరవ సభ్యులు కోరారు. రేపు విశాఖ పర్యటనలో వీసీని కలిసి కార్యక్రమ నిర్వహణపై సమీక్షిస్తా. సభ్యులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఘనంగా శతాబ్ది ఉత్సావాల నిర్వహణకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ చెప్పారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**- వేములవాడ ఏఎస్పీ : రుత్విక్ సాయి**

**- వేములవాడలో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అగ్రహారం సమీపంలోని కె-కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో జేఎన్టీయూ,పాలిటెక్నిక్,డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, మహిళలు అవసరమైతే షీ టీమ్ నెంబర్ 87126 56425 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐలు రామ్మోహన్, రాజు, షీ టీమ్ ఏఎస్.ఐ ప్రమీల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల హక్కుల కోసం కృషి చేస్తా

**- జగిత్యాల జిల్లా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు : ఆకుల శ్రీదేవి**

**- గ్రామస్థాయి ప్రజా ప్రతినిధుల గౌరవానికి కృషి**

**- సంఘం రాష్ట్రాధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్**



కొడిమ్యాల (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా ఆకుల శ్రీదేవిని నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి,నియామక పత్రాలను అందజేశారు. అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా పబ్బ మహేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, వార్డు సభ్యుల హక్కులు,సంక్షేమం సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసి, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల గౌరవం, హక్కుల కోసం కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు. అనంతరం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఆకుల శ్రీదేవి మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పబ్బ మహేష్ కూడా సంఘం బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి మల్లేశం, ఉప సర్పంచ్ ఎడమల పల్లి సంతోష్, వార్డు సభ్యులు రమేష్, తిరుపతి, మల్లేశం, శారద, ప్రసన్నకుమార్, సరిత ,మౌనిక, లత, నవత, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల సంఘం ఉపాధ్యక్షురాలిగా గంగాధర గంగజమున - వెంకట రమణ యామకం

**- జిల్లా స్థాయిలో సంఘం బలోపేతానికి కృషి చేస్తా**

**- వార్డు సభ్యులసంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు : గంగాధర గంగజమున**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా గంగాధర గంగజమున వెంకట రమణను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, వార్డు సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్‌కు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమ్మిగల్ల గోపాల్‌కు గంగాధర గంగజమున – వెంకట రమణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణమే లక్ష్యంగా నూతన సర్పంచులు పని చేయాలి

**డిపిఓ యాదయ్య జెడ్పి సీఈఓ ఎల్లయ్య**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామపంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్లు దేనని డిపిఓ యాదయ్య అన్నారు .తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో కొల్చారం మండల సర్పంచులు రెండవ విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత సర్పంచులతో కలిసి పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపిఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్య మని, గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీ పాలన విధులు,అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.

సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.

పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాల ల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తద్యమని తెలిపారు. అనంతరం శిక్షణ నిమిత్తం నూతన సర్పంచులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్. పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు,, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, జిల్లా పంచాయతీ ఆఫీస్ సిబ్బంది, ప్రవీణ్ కుమార్ , హరీష్ , లతీఫ్ కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నెల్లి రాజు, సాదుల స్వప్న ఊశయ్య, దయాకర్ గౌడ్ గజిని వెంకట్ గౌడ్, దేవన్న గారి శేఖర్, మోహన్, వినోద్ నాయక్, ఆంజనేయులు, స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# టు వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించాలి: సిఐ రవికుమార్

**- సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలో హెల్మెట్ బ్యాంకుతో ట్రాఫిక్ పోలీసుల అవగాహన**

**- ట్రాఫిక్ పోలీస్ ల వినూత్న హెల్మెట్ పై అవగాహనా**

**-హెల్మెట్ ధరిస్తే వాహనాదారలకు రక్షణ**




సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణలో ట్రాఫిక్ పోలీస్ ల వినూత్నంగా హెల్మెట్ ధరించని టు వీలర్ వాహనదారుల కోసం హెల్మెట్ బ్యాంకు అనే అవగాహన చేస్తునామని రాంగోపాల్ పేట్ సిఐ రవికుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్ రాంగోపాల్ పేట్ ట్రాఫిక్ సిఐ రవికుమార్ను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా టూవీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మేము ప్రజలకు సూచిస్తున్నామని తెలిపారు. హెల్మెట్ ధరించకుంటే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో వాటిని వివరిస్తూ అందులో భాగంగానే హెల్మెట్ ధరించని వారిని గుర్తించి వాళ్లకు హెల్మెట్ బ్యాంకు ఏర్పాటుచేసిన స్టాల్స్ లలో వాహనదారుని లైసెన్, ఆర్.సి వాహన దారుణం వద్ద తీసుకొని హెల్మెట్ ఇచ్చి మరుసటి రోజు కొత్త హెల్మెట్ కొనుక్కొని మరల హెల్మెట్ బ్యాంకు నుంచి తీసుకున్నటువంటి హెల్మెట్ ను తిరిగి ఇచ్చి తమకు సంబంధించిన ఆర్. సి.లైసెన్స్ తిరిగి తీసుకోవాలని తెలుపుతూ అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. టూ వీలర్ పై వెళ్లే వాహనదారులు 100%లో 90 మంది హెల్మెట్ ధరిస్తున్నారని మిగిలిన 10% మందికి ఈ అవగాహనతో మంచి కలుగుతుందని, హెల్మెట్ ప్రాముఖ్యత తెలుపుతూ మేము మా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. హెల్మెట్ ధరించకుంటే తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఆవేదన ఆలోచనలు తెలుపుతూ జరగబోయే సంఘటన వివరిస్తూ ముందుచూపుగా ఎలాంటి అవగాహన కల్పిస్తున్నామని, మిగిలిన 10 శాతం మంది పూర్తిస్థాయిలో హెల్మెట్ ధరించే వరకు మా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ ట్రాఫిక్ పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బంది లు కాకుండా చూడాలి

**జోనల్‌కమిషనర్ అలివేలు మంగతాయారు**

**ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు**



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)సికింద్రాబాద్ జోన్ పరిధిలో సిబ్బంది ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జోనల్ కమిషనర్ మంగతాయారు సూచించారు. సికింద్రాబాద్ జోన్ కు ట్రాన్స్ఫర్ పై వచ్చిన నూతన జోనల్ కమిషనర్ మంగతాయారు బాధ్యతలు చేపట్టిన రోజు నుండే జోనల్ కమిషనర్ పరిధిలో ఉన్న అన్ని సర్కిల్ ల అధికారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు చేశారు. ముఖ్యంగా టాక్స్ పూర్తిస్థాయిలో వసూలు చేసి జిహెచ్ఎంసి ఆదాయం పెంచాలని దానితోపాటు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చెత్త, మట్టి దిబ్బలు ఎక్కడ కనిపించిన వెంటనే తొలగించి జోన్ పరిధిలో ఉన్న అన్ని సర్కిల్లో అందమైన రోడ్లు ఫుట్పాత్లు కనిపించాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు రోడ్లు వేసే సమయంలో నాణ్యత పాటించాలని రోడ్డుపనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. హార్టికల్చర్ విభాగం అధికారులు మొక్కలు పెంపతలతో పాటు మొక్కల సంరక్షణ విషయంలో ఎప్పటికప్పుడు తమ పరిధిలోని బాధ్యతలని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇక టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులకు అప్లై చేసిన అప్లికేషన్లను ప్రత్యక్షంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని అదేవిధంగా అక్రమ నిర్మాణాలను అస్సలు సహించవద్దని అవినీతి అక్రమాలకు ఎవరైనా పాల్పడితే తన దృష్టికి వచ్చిన వెంటనే వాళ్ళ పై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# 108లో ఉద్యోగాలు ఈఎంటి, పైలట్ ఉద్యోగాలకు ఆహ్వానం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )108 అత్యవసర వాహనంలో విధులు నిర్వహించడానికి ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్), పైలెట్(108 వాహనం నడిపించడానికి డ్రైవర్) విధులు నిర్వహించడానికి ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేసింది. ఈఎంటి ఉద్యోగానికి ఎంఎల్టీ, డిఎంఎల్టీ, ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏ, జిఎన్ఎమ్, బీఎస్సీ, బీజడ్సిలలో ఏదైనా కోర్సు పూర్తి చేసి 30 సంవత్సరాల లోపు ఉండాలని, పైలెట్ ఉద్యోగానికి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఎల్ఎంవి బ్యాచ్ కలిగి ఉండి 23 నుంచి 30 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ తీసుకుని కింగ్ కోఠిలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి సమీపంలో 108 రీజినల్ కార్యాలయంలో మార్చి రెండవ తేదీన నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే 9100799259, 9154248904, 9100799255 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే



గూడెం అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్) పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ గ్రామంలోని మస్జిద్-ఈ-ఆలంగీర్ వద్ద ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. మహమ్మద్ మోయిన్ ఖాన్ (అలియాస్ బాబా బాయ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది ముస్లిం సోదరులు పాల్గొని సామూహిక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారితో పాటు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ:"రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రోజున అందరూ కలిసి మెలిసి విందులో పాల్గొనడం సంతోషంగా ఉంది. గంగా-జమునా తెహజీబ్‌కు అమీన్‌పూర్ నిదర్శనంగా నిలుస్తోంది. ముస్లిం సోదరులకు అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు బాబా బాయ్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే సోదరుల కోసం ప్రతి ఏటా ఈ సేవను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కృష్ణ, మాజీ కోఆప్షన్ నెంబర్ తలారి రాములు, మాజీ కో ఆప్షన్ నెంబర్ యునుస్,అమీన్పూర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద రెడ్డి, కొల్లూరు గోపాల్, ఆసిఫ్ ,కొల్లూరి యాదగిరి, గాలి గిరి, మైపాల్ రెడ్డి, దాసు యాదవ్, ఐలాపురం నర్సింగ్ రావు, అమీన్పూర్ గ్రామ పెద్ద బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ మండల ప్రెసిడెంట్ శోకత్ అలీ, మైనార్టీ పెద్దలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమ్మర్ రేసులో తిరువీర్..


## ఏప్రిల్ 10న థియేటర్లలోకి 'పాపం ప్రతాప్'

టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ తిరువీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పాపం ప్రతాప్'. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో తర్వాత తిరువీర్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ వేసవి కానుకగా ఏప్రిల్ 10న 'పాపం ప్రతాప్' థియేటర్లలో సందడి చేయబోతుందని తెలిపింది. ఈ సందర్భంగా తిరువీర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ పోస్ట్ పెట్టాడు. ప్రతి పాత్ర మనకు ఏదో ఒకటి నేర్పిస్తుంది. ప్రతాప్ పాత్ర నాకు అమాయకత్వం, ప్రేమ మరియు బలాన్ని నేర్పింది. ఈ పాత్రను మీ ముందుకు తీసుకురావడానికి చాలా ఉత్సాహంగా ఉన్నాను అని తిరువీర్ రాసుకోచ్చాడు.దరూరల్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రానికి ఎస్.పీ దుర్గ నరేష్ దర్శకత్వం వహిస్తుండగా.. రాకేష్ రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మాదిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాయల్ రాధకృష్ణ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది.

# విరోష్ వెడ్డింగ్‌కు ఎమోషనల్ టచ్..

### - రష్మిక పెళ్లిపై కళ్యాణి ప్రియదర్శన్ ఎమోషనల్ పోస్ట్

క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 27న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. ఇరు కుటుంబాలకు చెందిన వారు, కొద్దిమంది స్నేహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక ఎంతో ఆత్మీయంగా సాగింది. పెళ్లి అనంతరం విజయ్--రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో "విరోష్" జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది. ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్--రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.



# హాయిగా నవ్వుకునేలా..!



'ఈ కథ వినగానే నచ్చేసింది. ఇది అందరికీ రిలేటయ్యే కథ. ముఖ్యంగా నాది మంచి పాత్ర. నా కేరక్టరైజేషన్‌ని ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో హీరోయిన్ డామినేషన్ నా పాత్రకు సమస్యగా మారుతుంటుంది. అందులోంచి అద్భుతమైన ఫన్ జనరేటవుతూవుంటుంది. ఫ్యామిలీతో కలిసి హాయిగా నవ్వుకునే సినిమా ఇది' అని హీరో శ్రీవిష్ణు అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విష్ణు విన్యాసం'. నయన్‌సారిక కథానాయిక. యదునాథ్ మారుతీరావు దర్శకుడు. సుమంత్‌నాయుడు.జి నిర్మాత. శుక్రవారం(నేడు) సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో శ్రీవిష్ణు విలేకరులతో ముచ్చటించారు. 'ఇలాంటి పాత్ర చేయడం నాకిదే ప్రథమం. ఈ పాత్రకు కొన్ని రూల్సుంటాయి. నమ్మకాల్ని ఫాలో అయ్యే పాత్ర. పైగా లెక్చరర్. చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంటుంది. ఫస్టాఫ్ యూత్‌కీ, సెకండాఫ్ ఫ్యామిలీస్‌కీ కనెక్టవుతుంది. మారుతీరావు క్లారిటీ ఉన్న దర్శకుడు. తనకు ఎడిటింగ్‌పై గ్రిప్పుంది. అందుకే ఎక్కడా ల్యాగ్ లేకుండా అద్భుతంగా సినిమాను మలిచాడు. అనుభవం ఉన్న టెక్నీషియన్స్ పనిచేయడం కూడా సినిమాకు కలిసొచ్చింది' అని తెలిపారు. 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా 80శాతం పూర్తయిందని, అలాగే రామ్ అబ్బరాజుతో ఓ సినిమా, సితార సంస్థలో సన్నీ అనే కొత్త దర్శకుడితో మరో సినిమా చేస్తున్నానని శ్రీవిష్ణు చెప్పారు.

# 'విరోష్' వెడ్డింగ్.. కొత్త జంటకు

## 'నేచురల్ స్టార్' నాని స్పెషల్ విషెస్





టాలీవుడ్ మోస్ట్ సెలబ్రేటెడ్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన దంపతులకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, విజయ్-రష్మికలకు ప్రత్యేకంగా విషెస్ తెలియజేశారు. విజయ్ దేవరకొండ షేర్ చేసిన పెళ్లి ఫోటోలను రీ-ట్వీట్ చేస్తూ నాని తనదైన శైలిలో స్పందించారు. ఈ అందమైన జంటకు హృదయపూర్వక అభినందనలు. ప్రియమైన విజయ్, రష్మిక.. మీ ఇద్దరి జీవితం ఇకముందు మరింత అందంగా, ఆనందంగా సాగాలని కోరుకుంటున్నాను. గాడ్ బ్లెస్ యూ. అని నాని ట్వీట్ చేశారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీతో పాటు సమంత, కీర్తి సురేష్, కరణ్ జోహార్ వంటి ప్రముఖులు కూడా ఈ జంటను ఆశీర్వదించారు.

# రెండు భాగాలుగా రానున్న 'స్వయంభు'...

# నిఖిల్ సిద్ధార్థ్ భారీ ప్రణాళికలు!



యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా స్వయంభుపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2026 ఏప్రిల్ 10న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. తాజాగా ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు నిఖిల్ స్వయంగా వెల్లడించడం విశేషం. కథ, విజువల్ గ్రాండియర్ దృష్ట్యా 'స్వయంభు'ను రెండు పార్ట్‌లుగా తీసుకురావాలని చిత్ర బృందం నిర్ణయించింది. ఈ ప్రకటనతో అభిమానుల్లో ఆసక్తి మరింత రెట్టింపైంది. ఈ సినిమాలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ , నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కథగా ఈ చిత్రం రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. 'స్వయంభు'తో పాటు నిఖిల్ చేతిలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ సీక్వెల్ కార్తికేయ 3పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే రామ్ వంశీ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ది ఇండియా హౌస్ చిత్రం కూడా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రాలు నిఖిల్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. కేవలం వెండితెరపైనే కాకుండా, ఇప్పుడు నిఖిల్ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నాడు. త్వరలోనే ఒక వెబ్ సిరీస్‌తో ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించాడు. విభిన్న కథాంశాలు, కొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు సాగుతున్న నిఖిల్, తన కెరీర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్నాడు. 'స్వయంభు'తో పాటు వరుస ప్రాజెక్టులతో నిఖిల్ సిద్ధార్థ్ తన పాన్ ఇండియా స్టార్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేసుకునే ప్రయత్నంలో ఉన్నాడు. ఇక రెండు భాగాలుగా రానున్న 'స్వయంభు' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



# 'పెద్ది'పాటల సందడి

రామ్‌చరణ్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా 'చికిరి' పాట సోషల్‌మీడియాలో రికార్డు స్థాయి వీక్షణలను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ముమ్మరం చేయబోతున్నారు. మార్చి 2వ తేదీన 'రై రై రా రా' అనే రెండో పాటను విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రామ్‌చరణ్ పక్కా మాస్ అవతారంలో కనిపిస్తున్నారు. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ సినిమాలో రామ్‌చరణ్ ఆటకూలీ పాత్రను పోషిస్తున్నారు. ఏ.ఆర్.రెహమాన్ స్వరకల్పనలో పాటలన్నీ అద్భుతంగా తయారయ్యాయని, మ్యూజికల్‌గా కూడా బిగ్గెస్ట్ హిట్‌గా నిలుస్తుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ, బొమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్. రత్నవేలు, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సాన.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ గరిమా అగ్రవాల్



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, ప్రశ్నాపత్రాల భద్రత, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతుల కల్పనపై ఆమె ప్రత్యేకంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రంలో డ్యూటీలో ఉన్న సిబ్బంది సమయపాలన పాటించాలనీ, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జయంత్ కుమార్, కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

**-పెండింగ్ లో ఉన్నరెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**



వేములువాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ సిబ్బంది,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఆగిపోయినటువంటి 2 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, ప్రతినెలా వేతనాలు చెల్లించేలా చూడాలని,ఈఎస్సై,పీఎఫ్, సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదభీమా రూ.25 లక్షలు ఇవ్వాలని, పనిముట్లు, చీపుర్లు,నూనెలు,సబ్బులు, డ్రెస్ లు,పారలు, గ్లౌజ్ లు ఇవ్వాలని, హెల్త్ కార్డు లు ఇవ్వాలని, కనీసవేతనం రూ. 26 వేలు ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేములవాడ లో పెరుగుతున్న జనాభా ప్రాతిపాదికన సిబ్బందిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములుతో పాటుగా మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పందుల మల్లేశం, నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

# కత్తెరపాక అంజయ్య కుటుంబానికి మాజీ ఎంపీ బోయినపల్లి పరామర్శ - ప్రగాఢ సంతాపం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య సోదరుడు కత్తెరపాక అంజయ్య ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం కొదురుపాక గ్రామంలో పరామర్శించి, ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దివంగత అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి,నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,జంపుక ఆనంద్, కొంకటి శేఖర్,నాగుల శ్రీనివాస్ గౌడ్, ముద్దం రవీందర్ గౌడ్,పాపారావు, కమల్ గౌడ్, సంజీవ్,కన్నం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిని కించ పర్చేలా, ప్రభుత్వ విద్యావ్యవస్థను దిగజార్చేలా .

**ఉన్న విద్యా కమిషన్ రిపోర్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాము**

**-కర్రు సురేష్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్,**



మంథని( ప్రశ్న న్యూస్)తెలంగాణ ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ పునఃనిర్మాణ కమిటీపూర్తి అవగాహన లోపం,ఉపాధ్యాయ వృత్తి పట్ల కుంచిత స్వభావంతో ప్రభుత్వానికి సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాము...ఉపాధ్యాయ వృత్తిని ఆర్థిక దృక్కోణం లో చూడడం దురదృష్టకరమని నైతిక విలువలని పెంపొందించి మానవ వనరులను అభివృద్ధి చేసి దేశ నిర్మాణం లో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయ వృత్తిని కార్పొరేటు ఉద్యోగి ల చూడడం,జీతాలు ఎక్కువని,ప్రమోషన్లు ఇవ్వొద్దని,ఉపాధ్యాయ నియామకాల్లో క్షేత్ర స్థాయిలో సాధ్యం కాని ప్రతిపాదనలు చూస్తుంటే ఎంతటి అవగాహన రాహిత్యం తో తయారు చేసిన రిపోర్ట్ అనేది అర్థమౌతుందని,నిర్మాణాత్మక ఆలోచనలతో కాకుండా విమర్శనాత్మకంగా కమిషన్ కు సంబంధం లేని విషయాలను ప్రస్తావించి,ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఈ విద్యా కమిషన్ రిపోర్ట్ ను వెంటనే రద్దు చేసి,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కై సూచనలను క్షేత్ర స్థాయి లో అనుభవం ఉన్న సీనియర్ ఉపాధ్యాయులనుండి,మేధావుల నుండి సేకరించాలని కోరారు

# మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవా యజ్ఞం - నిర్విరామంగా అన్నార్థులకు అన్నదానం

**- పేదలకు ఒక్క పూటైనా భోజనం అందించాలని ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తి**



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన “మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు” ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1774 రోజులుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్థులు, భక్తులకు భోజనం ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు.శుక్రవారం అన్నదాతలుగా పెద్దపల్లి జిల్లా చిన్నరాజ్‌పల్లి వాస్తవ్యులు కీ.శే. బైరి గౌరక్క జ్ఞాపకార్థం బైరి పోశాలు--శశికళ, బైరి సారయ్య--స్వరూప దంపతులు భాగస్వామ్యులయ్యారు. చారగొండ వంశీధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులు చారగొండ మహేందర్ రెడ్డి--సుగుణ దంపతులు సహకరించారు. పెళ్లిరోజు సందర్భంగా సికింద్రాబాద్ వాస్తవ్యులు ఆరెల్లి నాగరాజు--జయంతి దంపతులు దాతలుగా నిలిచారు.శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు--స్నేహలత, ప్రతాప్--స్వప్న--సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్--జ్యోతి,గణాచారి మఠం శైలజ--సాంబశివు, దేవరాజు ఉమ--బాలచందర్ రాజు, రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు, ప్రజ్ఞ--శరత్ చంద్ర, శిరీష--సాయిచంద్ర, శర్వాణి--రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణలు ఉన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్,వొడ్యాల వేణు,నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, చింతపంటి శ్రీనివాస్, సదానందం, దీపక్, గొట్టం శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ దాతలు తమ శుభకార్యాల సందర్భంగా పేదలకు ఒక్కపూటైనా భోజనం అందించేందుకు ముందుకు రావాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పర్యవేక్షణకు నూతన కమిటీ ఏర్పాటు

**- పోషకాహారం అందుబాటుపై కట్టుదిట్టమైన నిఘా**

**- విలాసాగర్ గ్రామ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్-1 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ కమిటీని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చడం లక్ష్యంగా ఈ కమిటీని 11 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు.అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు తప్పనిసరిగా ఒకపూట సంపూర్ణ పోషకాహారం తీసుకునేలా పర్యవేక్షణ చేయడం, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్య తగ్గించడం, శిశు మరణాల రేటును నియంత్రించడం, పిల్లల పోషకాహార స్థాయిని పెంపొందించడం వంటి అంశాలపై కమిటీ దృష్టి సారించనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనుకయ్య మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి గర్భిణీ, బాలింత ఆరోగ్యంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పోషకాహారం సక్రమంగా అందుతున్నదో లేదో కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుందని, గ్రామంలో ఆరోగ్య సూచికలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉప సర్పంచ్ పోత్తూరి శైలజ, వార్డ్ సభ్యులు దమ్మ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,ఏఎన్ఎం సునీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ గొట్ల శైలజ, ఆశా కార్యకర్తలు గాలిపల్లి లత,ముదిగంటి సుజాతతో పాటు అంగన్వాడి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయణమే జీవన భద్రత

**-బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్**

**- బోయినిపల్లిలో “అరైవ్-అలైవ్” కార్యక్రమం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా “అరైవ్-అలైవ్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. వేగం ప్రాణాలకు ప్రమాదకరం. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరి. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది. గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే ముఖ్య ఉద్దేశం. ‘అరైవ్ అలైవ్’ అంటే కేవలం చేరుకోవడం కాదు, సురక్షితంగా జీవించి చేరుకోవడం,” అని తెలిపారు.యువత మోటార్‌సైకిళ్లపై స్టంట్లు చేయకుండా, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు,యువత,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: ఎస్పీ మహేష్ బి.గితే

**డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి**

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాల డ్రైవర్లకు**

**ఉచిత కంటి వైద్య శిబిరం**



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన “అరైవ్ ఆలైవ్” కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి, అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు, మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూడ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఎస్పీ అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ అభినెయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**కంటి చూపు మెరుగుపడాలి, ప్రమాదాలు తగ్గించుకోవాలి**




శేర్లింగంపల్లి( ప్రశ్న న్యూస్)డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా నల్లగండ్లలో వైద్య శిబిరంరహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా శేర్లింగంపల్లి పరిధిలోని నల్లగండ్లలో ఉన్న రెటినోవా ఐ కేర్ సెంటర్ లో గురువారం భారీ వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.సుమారు 30 మంది డ్రైవర్లకు నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి సూచనలు అందించారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కృష్ణ తేజ, డాక్టర్ సుష్మా రెడ్డి తమ సామాజిక బాధ్యతలో భాగంగా డ్రైవర్లకు ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని కొల్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి డీసీపీ ట్రాఫిక్-1 రంజన్ రతన్ కుమార్, అదనపు డిసిపి హనుమంతరావు, ఏసిపి ఎం. ఆదిమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రహదారులపై భద్రతకు కంటి ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు సురక్షిత డ్రైవింగ్ సూత్రాలను పాటిస్తూ రహదారి ప్రమాదాలను తగ్గించడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న డ్రైవర్లు రక్షణాత్మక డ్రైవింగ్ విధానాలను పాటిస్తూ రహదారి భద్రతను ప్రోత్సహించేందుకు హామీ ఇచ్చారు.

# ఎస్సీ ,ఎస్టీల కేసులలో అలసత్వం చేస్తే సహించం

**రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు.శనివారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగితే అరికట్టలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు. నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు.జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాలలో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులపై నాణ్యమైన భోజనం పై ఎస్సీ ,ఎస్టీ కమిషన్కు నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారము అందించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రారంభం కింద డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. హత్య అత్యాచారం సాంఘిక విష్కరణ తదితర కేసులలో బాధితులకు పక్కా ఇండ్లను అందించాలని కోరారు. చరిత్రలోనే రాష్ట్రా ఎస్సీ ,ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్ మల్కాజ్గిరి హైదరాబాద్ జిల్లాలలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్లను పంపిణీ చేశామని తెలిపారు.వివిధ శాఖ లు అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని సి కార్పొరేషన్ నూతన దుకాణాల సముదాయాలను తక్షణమే నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, ట్రైన్ అధికారి సింధు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ తదిత దళిత సంఘాల నాయకులు డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్‌లో కమిటీ హాల్ అధ్వాన్న దుస్థితి

- నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన జిహెచ్ఎంసి అధికారులు
- స్థానికులకు, అంగన్వాడి పిల్లలకు దుర్గంధంతో నిత్య నరకం
- చెత్త కుప్పలను తొలగించి సమస్యను తీరుస్తారా.? అలాగే వదిలేస్తారా.?






**ముషీరాబాద్(ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో జవహర్ నగర్ లో ఉన్న కమిటీ హాల్, పరిసర ప్రాంతాల నిర్వహణ అత్యంత అధ్వాన్న స్థితికి చేరుకుంది. ప్రజా కార్యక్రమాలకు కేంద్రబిందువుగా ఉండాల్సిన ఈ కమిటీ హాల్ ఇప్పుడు చెత్త కుప్పగ నిలిచిపోయి ప్రజల ఆగ్రహానికి గురవుతోంది. హాల్ చుట్టూ పేరుకుపోయిన చెత్త, పెరిగిపోయిన మురుగు, ఎక్కడికక్కడ కనిపిస్తున్న అధికారుల నిర్లక్ష్యం స్థానికులను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తోంది. కమిటీ హాల్ పరిసర ప్రాంతాలు పూర్తిగా శుభ్రత కోల్పోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. పక్కనే నివసించే ప్రజలు, అంగన్వాడి స్కూల్ పిల్లలు రోజూ ఇబ్బందులు పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం, పాలకులు కనీస పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇది కమిటీ హాలా.. లేక చెత్త డంపింగ్ యార్డా.? అంటు ప్రజలు మండిపడుతున్నారు.



### సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం..

మాజీ కార్పొరేటర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ పరిస్థితిపై ఇప్పటివరకు స్పందించకపోవడం కూడా స్థానికుల్లో అసంతృప్తిని పెంచుతోంది. ప్రజాప్రతినిధులు కూడా సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల



సమయంలో మాత్రమే ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తారా.? తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోరా.? అంటు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఇక జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులపై కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో విధులు నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని అందుకే ఈ పరిస్థితి నెలకొంది అన్న ఆరోపణలు ఉన్నాయి. హాల్ నిర్వహణ, శుభ్రత, మరమ్మత్తుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### మరమత్తుల పేరుతో మళ్లీ దండుకోవడమేనా.?

అభివృద్ధి చేసే సమయంలో నాణ్యత పాటించరు తర్వాత మరమ్మత్తుల పేతురుతో దోచుకోవడమే ప్రభుత్వ అభివృద్ధి పనులలో ఆనవాయితీగా మారింది. మరమ్మత్తుల పేరుతో మళ్లీ దండుకోవడానికే ఈ నిర్లక్ష్యమా.? అనే




అనుమానాలు స్థానికుల నుండి వ్యక్తమవుతున్నాయి. ప్రజా ధనంతో నిర్మించిన కమిటీ హాల్ ఈ దుస్థితికి చేరుకోవడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నాయి. ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చెత్త తొలగింపు, సమగ్ర శుభ్రత చర్యలు, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, నిర్లక్ష్యానికి కారణమైన సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా.? లేక ఇలాగే నిర్లక్ష్యం కొనసాగుతుందా.? అన్నది వేచి చూడాలి.

# సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ అవినీతికి అంతం లేదా.?


- ఉన్నత అధికారులకు చర్యలు తీసుకునే బాధ్యత లేదా.? - కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో సంచలన అవినీతి ఆరోపణలు
- ప్రైవేట్ వ్యక్తులతో వసూలు చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ - అనుమతులు, ఓసీలు, ఫిర్యాదులపై మౌనం పై అనుమానాలు
- చర్లపల్లి మెయిన్ రోడ్డు లో రెండుసార్లు సీజ్ చేసిన భవనం వెనుక దాదాపు 10 లక్షల కథ ఏమిటి.? సార్
- సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ కు లంచాలు ఇస్తే అక్రమాలు అయిన సక్రమాలేనా.?
- జోనల్, ఎంఎంసి కమిషనర్ మౌనమేంది.? విజిలెన్స్, ఏసీబీ అధికారుల చోద్యం ఏందీ.?




**కాప్రా (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ పరిధిలోని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారుల స్థానంలో ప్రైవేట్ వ్యక్తులు అధికారాలను వినియోగిస్తున్నారనే విషయం బయటకు రావడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. స్థానికుల సమాచారం ప్రకారం, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ప్రజల దరఖాస్తులు, బిల్డింగ్ పర్మిషన్లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ఫిర్యాదులు వంటి ముఖ్యమైన వాటిపైన స్పందించకుండా ఉంటున్నారని రఘు, లక్ష్మణ్ అనే ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులు సెక్షన్ ఆఫీసర్ లాగిన్ ఐడీలను ఉపయోగిస్తూ కార్యాలయ పనులను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఎవరి అనుమతితో అధికారులు లాగిన్ ఉపయోగిస్తున్నారు

ప్రభుత్వ విభాగానికి చెందిన అత్యంత గోప్యమైన లాగిన్ వివరాలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లాయి.? వారికి అధికారిక అనుమతి ఉందా.? లేకుంటే ఎవరి మద్దతుతో ఈ వ్యవహారం కొనసాగుతోంది.? లాగిన్ ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో ఉందంటే డిప్యూటీ కమిషనర్ ఏసిపి ఏం చేస్తున్నారు అనే



To
The Commissioner
Municipal Corporation of Malkajgiri
Hyderabad.

Date: 24.02.2026

Respected Sir,

Sub: Encouragement of Private persons in Official activities in Town Planning Wing, Kapra Circle – Suitable Action – Request – Regarding.

We are the victims submit the following for kind consideration.

In Town Planning Section, Kapra Circle the concerned Section Officer has not responding to the permissions, Occupancy Certificates, complaints and other activities and straight away engaged two private persons namely Sri Raghu, Laxman who are operating the Logins of Section Officers, Processing the permissions, Occupancy Certificates and managing complaint applications. They not only managing the office works, but they are very much active in Field works also. There is a big question whether any permission granted to these persons to look after the GHMC works, if not how they are handling such an important wing of Town Planning Wing and misusing their powers of Section Officer and involved in malpractices. As such needs through enquiry against the said persons and suitable action may kindly be initiated against these persons.

We therefore request sir to kindly look into the matter and initiate stringent action against the concerned.

We expect early action in the matter.

Yours faithfully,
[illegible]

ప్రశ్నలు ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ప్రైవేటు వ్యక్తులు కేవలం కార్యాలయ పనులకే పరిమితం కాకుండా ఫీల్డ్ వర్క్‌లలో కూడా చురుకుగా పాల్గొంటున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలలో తుల్జా సింగ్ తరపున వెళ్లి వీళ్లే సెటిల్మెంట్లు చేసి అధికారికి ఇస్తున్నారని ఈ బినామీ వ్యవహారమంతా తుల్జాసింగ్ గతంలో పనిచేసిన సర్కిల్ లో కూడా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇది అధికార దుర్వినియోగానికి, అవినీతి చర్యలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

### అధికారులు పారదర్శకత ఎక్కడ.?

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ వంటి కీలక విభాగంలో ప్రైవేట్ వ్యక్తులు అధికారులుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అనుమతుల మంజూరు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు కఠిన నిబంధనల ప్రకారం, అధికారుల సమక్షంలోనే జరగాలి. కానీ ప్రైవేటు వ్యక్తుల చేతిలో జరుగుతున్నాయి చర్లపల్లి రహదారిపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని రెండుసార్లు సీజ్ చేసినా సెక్షన్ ఆఫీసర్స్ తుల్జా సింగ్ దాదాపు 10 లక్షల వరకు లంచాలు తీసుకొని సెటిల్మెంట్ చేసి జిహెచ్ఎంసికే టోకర్ పెట్టారని మున్సిపల్ చట్టాలను చెత్త బుట్ట దాఖలు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారుల బాధ్యతను పక్కన పెట్టి, అనధికారిక వ్యక్తులు కీలక నిర్ణయాలు తీసుకుంటే అవి చట్టపరంగా చెల్లుబాటు అవుతాయా.? భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలపై న్యాయపరమైన వివాదాలు తలెత్తే అవకాశముంది అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



### వెంటనే విజిలెన్స్ విచారణ, చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతి అక్రమాలపై, ఆయన వ్యవహారంపై ఉన్నతాధికారులు విజిలెన్స్ విచారణకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ విభాగాలపై ప్రజల విశ్వాసం నిలబెట్టాలంటే ఇలాంటి ఘటనలపై పారదర్శక దర్యాప్తు అత్యవసరం అన్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న ఈ వ్యవహారం నిజమైతే, ఇది కేవలం ఒక శాఖ సమస్య కాకుండా, పరిపాలనా వ్యవస్థకు పెద్ద మచ్చ అవుతుంది. అందువల్ల జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి, ప్రజలకు నిజం తెలియజేయాలని కోరుతున్నారు.

# నేను పార్టీని ప్రకటించాక చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయి

- కవిత ఆసక్తికర వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తాను రాజకీయ పార్టీని ప్రకటించిన తర్వాత చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండు నెలల్లో కొత్త పార్టీని స్థాపించబోతున్నట్లు తెలిపారు. రాజకీయం చేయాలంటే ధైర్యం ఉండాలని, ఓటమిని సైతం అంగీకరించే మనస్తత్వం ఉండాలని అన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు ఇంకా ఉందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. తనను ఐదు నెలల పాటు జైల్లో పెట్టి క్షోభకు గురిచేశారని అన్నారు. తనకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎవరూ పెద్దగా తెలియదని వెల్లడించారు. సంజయ్ సింగ్ ఎంపీ కాబట్టి పరిచయం ఉండేదని అన్నారు. మద్యం కేసులో క్లీన్ చిట్ వచ్చాక మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు తనను అరెస్టు చేసినప్పుడు ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు.

### - నేను షో చేయడానికి వెళ్లను

సమస్యలు ఉన్నప్పుడు తాను షో చేయడానికి ఎప్పుడూ వెళ్లనని కవిత తెలిపారు. కుమ్మెర జాతర ఘటనపై తాను ఆ రోజే ఎస్పీతో మాట్లాడానని వెల్లడించారు. నిందితులకు తగిన శిక్ష పడాలని బాధిత కుటుంబం, తాము కోరుకుంటున్నామని అన్నారు. సమాజం పట్ల మన కంటే లక్ష రెట్ల అవగాహన మావోయిస్టు అగ్రనేతలకు ఉందని కవిత పేర్కొన్నారు. నేను సమాజంలో ఉండి పోరాడితే, వారు అడవుల్లో ఉంటూ సమాజం కోసం పోరాటం చేస్తున్నారని ప్రశంసించారు. మావోయిస్టులు లొంగిపోయి సిద్ధాంతాన్ని బ్రతికించారని అన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కింద గాంధీ విగ్రహం పెట్టడాన్ని తప్పుపట్టదలుచుకోలేదని కవిత తెలిపారు. కానీ ఈ ప్రాజెక్టు కోసం అన్ని ఇళ్లు కూలగొట్టడం ఎందుకని ప్రశ్నించారు.

# బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి

- బస్తీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పర్యటించారు. గల్లీ గల్లీ తిరుగుతూ బస్తీ వాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు. బీజేపీని రాజకీయంగా దెబ్బతీసి, నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకే ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు. నగరంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, వర్షపు నీటి కాలువల్లో పూడిక తీయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్ రావడంపై అన్నాహజారే స్పందన

- కేజ్రీకి కీలక సూచన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో పాటు మరో 21 మందికి క్లీన్ చిట్ వచ్చింది. సాక్ష్యాధారాలు లేవంటూ కోర్టు వారికి భారీ ఊరట కల్పించింది. కేజ్రీవాల్, సిసోడియాకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని అన్నా హజారే స్వాగతించారు. న్యాయవ్యవస్థ అత్యున్నతమైనదని, ఈ వ్యవస్థ లేకుంటే గందరగోళ పరిస్థితి, అశాంతి నెలకొంటుందని వ్యాఖ్యానించారు. ఈ కేసులో కోర్టు తీర్పును అందరూ స్వాగతించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో తాను కేజ్రీవాల్‌పై విమర్శలు చేసినప్పుడు, కోర్టు అప్పటికింకా ఎలాంటి తీర్పును వెలువరించలేదని వివరణ ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఆయన సలహా ఇచ్చారు. వ్యక్తిగతంగా లేదా పార్టీ గురించి మాత్రమే ఆలోచించకుండా సమాజం, దేశం కోసం పనిచేయాలని హితవు పలికారు. ఇంత పెద్ద దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు, కులాలు, మతాలు ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థ వల్లే దేశం సరైన మార్గంలో నడుస్తోందని అన్నారు. బలమైన న్యాయవ్యవస్థ లేకుంటే నేరస్థులదే పైచేయి అవుతుందని వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588